క్లుప్తంగా

మద్యం పట్టివేత

నాంపల్లి : మండలంలోని పెద్దాపురం గ్రామంలో బొమ్ము సైదులుకు చెందిన బెల్టు దుకాణంలో తొమ్మిది వేల విలువ గల మద్యాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేశామని ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపారు.

ఘనంగా బోనాల వేడుకలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కామరతి బుగ్గ పోచమ్మ బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, శివసత్తులు, పోతరాజుల విన్యాసాల నడుమ మహిళలు బోనాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండెబోయన అయోధ్యయాదవ్, గుండెబోయిన రూపమ్మమల్లేషం, ఇస్తారి, సత్తయ్య, వెంకటేష్, కొలను లింగయ్య, పాకం మలయ్య, మహేష్, నర్సింహ, వెంకటేస్, ఐలయ్య, మహేష్, శ్రీశైలం, లింగస్వామి, అంజయ్య, నాగరాజు, తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మునుగోడు : స్థానిక లారీ ఓనర్స్ అసోషియేషన్ కార్యాలయంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. లారీ ఓనర్స్ అసోషియేషన్ మునుగోడు మండల అధ్యక్షుడిగా గాదపాక అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా దొమ్మాటి చెన్నయ్య, దొమ్మాటి నగేష్, ఉపాధ్యక్షుడిగా యరసాని సైదులు, ప్రధాన కార్యదర్శిగా వంగూరి మల్లేష్, కోశాధికారిగా బోయపల్లి శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా దొమ్మాటి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా అన్నం శ్రీను, కమ్మలపల్లి శివకుమార్, బొడ్డు కిరణ్, మాదాసు నరేష్ ఎన్నికయ్యారు.

చెట్టును ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు



చిట్యాల: పెద్దకాపర్తి శివారులో చెట్టును ఢీకొట్టి నిలిచిపోయిన ప్రైవేట్ బస్సు

చిట్యాల: ప్రైవేట్ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఐదుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని మియాపూర్ నుంచి ప్రైవేట్ బస్సు 40మంది ప్రయాణికులతో ఆదివారం తెల్లవారుజామున గుంటూరుకు బయలుదేరింది. మార్గమధ్యలో నలగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులోకి రాగానే అదుపుతప్పి 65 నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. ప్రమాదంలో ఏలూరుకు చెందిన బస్సు డ్రైవర్ టి.వెంకట్రావ్, క్లీనర్ బి.నగేష్, ప్రయాణికులు గుంటూరుకు చెందిన ఎం.విజయ్‌కుమార్, ఎం.సుశాంత్, తిరుపతి వాసి శివాజీ గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. మిగిలిన ప్రయాణికులు వేర్వేరు వాహనాల్లో తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. ప్రమాదానికి డ్రైవర్ నిద్రమత్తే కారణం కావొచ్చని భావిస్తున్నామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్ఐ రవి తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న నర్సింహగౌడ్

మర్రిగూడ : మండల పరిధిలోని సరంపేట గ్రామానికి చెందిన దామెర అభిలాష్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రామిడి యాదిరెడ్డి, మాదగోని కృష్ణయ్య, కొట్టం శ్రీనివాస్‌యాదవ్, బండా యాదయ్య, సిరిపంగి శ్రీనివాస్, దామెర జీవన్, పోకల నరసింహ, రాములు, సాయికుమార్ పాల్గొన్నారు.

ఊరూరా సద్దుల బతుకమ్మ వేడుకలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



నార్కట్‌పల్లిలో..



నల్లగొండ : పద్మావతి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ పట్టణంలోని ఆదర్శ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లగొండ పట్టణంలోని యాట కన్నారెడ్డి కాలనీలో..



నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్‌లో..



బతుకమ్మ తీసుకెళ్తున్న ఎస్పీ



నల్లగొండ పట్టణంలో..



నల్లగొండలోని వీటీ కాలనీలో..



నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ వీధిలో..



కట్టంగూర్ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నకిరేకల్ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ శ్రీదేవి



నల్లగొండ పట్టణంలో..



నల్లగొండ పట్టణంలోని ఆదర్శకాలనీ సమీపంలో..



తిప్పర్తి మండలంలోని రామలింగాలగూడెంలో ..



కేతేపల్లి : కొండకిందిగూడెంలో..



చండూరు : బతుకమ్మ వేడుకలు



నల్లగొండ : కలెక్టరేట్ సమీపంలోని గరుడాద్రి నగర్ కాలనీలో..



నార్కట్‌పల్లిలో బతుకమ్మలతో తల్లీకూతురు



మునుగోడు : బతుకమ్మతో మాజీ ఎంపీటీసీ మిర్యాల రామేశ్వరి



శాలిగౌరారం : మార్కెట్‌కాలనీలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి ప్రచారం

నల్లగొండ టూటౌన్ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ అభ్యర్థిపిల్లి రామరాజు యాదవ్ వాకర్స్‌కు విజ్ఞప్తి చేశారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో పిల్లి రామరాజు యాదవ్ ఆదివారం వాకర్స్‌ను కలిసి ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. తనను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, లింగస్వామి పాల్గొన్నారు.

కార్మికులకు అందని వేతనాలు

నల్లగొండ టౌన్ : మెడికల్ కాలేజీ కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా కార్మికులు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. జీతాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించినప్పటికీ కాలేజీ ప్రిన్సిపాల్, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరారు.

పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం

దేవరకొండ : పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్వీటీ అన్నారు. ఆదివారం పట్టణంలోని అసోసియేషన్ భవనంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తాళ్ల శ్రీధర్‌గౌడ్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, పిజే శాంసన్, తాళ్ల సురేష్, వాసు, భాస్కర్ రెడ్డి, తదితరులున్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

మిర్యాలగూడ టౌన్ : ఉదయపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్‌మాట్లాడుతూ ఆ పార్టీ ప్లీనరీలో ప్రతి పార్లమెంట్ పరిధిలో బీసీలకు రెండు అసెంబ్లీ సీట్లు కేటాయించాలని చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, గూడపూరి సత్యనారాయణ, పావని, సాయిరాం, నాగరాజు, రాంబాబుయాదవ్ తదితరులున్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నార్కట్‌పల్లి : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. నార్కట్‌పల్లి మండల పరిధిలోని అమ్మనబోలులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ కావటి యాదయ్య, భరత్, పరుశురాం, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమ్మనబోలు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఉప సర్పంచ్ ఎడమ ఇంద్రారెడ్డి, ఈదులకంటి సత్తయ్య, పజ్జూరి ఇంద్రారెడ్డి, కొండ మల్లయ్య, ఎల్లేష్, గాలికర్ శ్రీను, మక్క గిరి, చిలుకూరి మల్లేష్, మహేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలి

చిట్యాల : కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరేశం కోరారు. చిట్యాల మండలం వెంబాయి, తాళ్ళవెల్లెంల, చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలలో ఆదివారం వీరేశం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వంద మందికి పైగా వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు జనగాం రవీందర్‌గౌడ్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ వడ్డెపల్లి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, అద్దెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : మాట్లాడుతున్న వేముల వీరేశం

నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తెస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు(గట్టుప్పల్) : రానున్న ఎన్నికల్లో మరోసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తెస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గట్టుప్పల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ విజయానికి పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకులు శక్తివంచన లేకుండా కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా నారాయణపూర్, చండూరు మండలాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచ్ ఇడెం రోజా, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, ఎంపీటీసీలు అవ్వారు గీతాశ్రీనివాస్, బండారు చంద్రయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

మునుగోడు : ఈ నెల 26న మునుగోడులో నిర్వహించే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కోరారు. మునుగోడు ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో సీఎం సభాస్థలం ఏర్పాటు పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సభలో లక్ష మందికిపైగా కూర్చునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, రావిరాల కుమారస్వామి, సతీష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం పరిధి ఇందుర్తి గ్రామానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్ ఆధ్వర్యంలో మునుగోడులో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కోరారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అశోక్‌గౌడ్, లపంగి భిక్షం, దొడ్డి శ్రీను, గిరి యాదయ్య, చేపూరి యాదయ్య, బొల్లోజు బ్రహ్మచారి, సోమి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు

మునుగోడు : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మునుగోడు మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల వద్ద ఆదివారం భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారు.

చిట్యాల : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాల పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాలను భక్తులు ఘనంగా ఊరేగించారు. ఈ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారికి పసుపు కుంకుమ, చీరలు సమర్పణ

కేతేపల్లి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని భీమారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం మండపంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద మాజీ సర్పంచ్ బడుగుల కవితనరేందర్‌యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సందిగామ అరవిందశర్మ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పురం సోమయ్య, జిల్లాల యాదగిరి, మధు, సురేష్, సత్యరాజ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో దుర్గామాత మండపం వద్ద కోట రఘునందన్–ప్రమీల దంపతుల సహకారంతో ఆదివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ : గంగపుత్ర సంఘం కార్యాలయం ఎదురుగా బోయవాడలో..



మునుగోడు : పూజలో పాల్గొన్న భక్తులు



కేతేపల్లి : చీరలు సమర్పిస్తున్న మాజీ సర్పంచ్ బడుగుల కవిత

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నార్కట్‌పల్లి : ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ పాలనలోనే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని 1,2,3,4,5 వార్డుల్లో ఆదివారం ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు ఇబ్బందులు పడొద్దన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, సర్పంచ్‌లు మల్గ బాలకృష్ణ, గోసుల భద్రాచలం, వార్డు సభ్యులు దుబ్బాక రాంమల్లేశం, పుల్లెంల మహేష్, మట్టిపల్లి రాజు, లింగస్వామి, బొబ్బలి మల్లేషం, జెనిగ నాగరాజు, నడింపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తికి వినతి

చిట్యాల: వెలిమినేడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ ఆదివారం వెలిమినేడు మండల సాధన సమితి నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి గౌరవాధ్యక్షుడు దేశబోయిన నర్సింహ, అధ్యక్షుడు పోలగోని శివప్రసాద్, ఆడెపు మహేష్, కూనురు గణేశ్, గోలి సాయికిరణ్, పోలగోని విజయ్‌ప్రసాద్, సుంకరి నాగరాజు పాల్గొన్నారు.